వైఎస్ఆర్

# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 10 అక్టోబర్ 2025

## అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి దళిత సంఘం నేతలు

### వైసిపి కుట్రలపై కదం తొక్కిన దళిత నేతలు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడంపై నిరసన



## విదేశాలకు వెళ్ళిన మదనపల్లె ఎమ్మెల్యే



## సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి...

### రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలను విన్నవించిన..కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి...సానుకూలంగా స్పందించిన సీఎం.



.ఓబులవారిపల్లి ప్రభాతవార్త అక్టోబర్ 9 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి ఒక్క రూపానంద రెడ్డి. గురువారం సీఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి వివరించారు అలాగే రైల్వే కోడూరులో ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి సహకరించాలని అలాగే నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వినతి పత్రం ద్వారా అందించి ఆయనకు వివరించారు అన్ని విధాల రైల్వే కోడ్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని సానుకూలంగా ఆయన స్పందించినట్లు తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే కోడూరు నియోజకవర్గ రూపురేఖలు మారాయని ఎన్నడూ లేని విధంగా రైల్వేకోడూరులో మౌలిక వసతులు రోడ్డు నిర్మాణం పనులు లింకు రోడ్లు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో సహకారం అందిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ లిక్కర్ కేసులో జయచంద్రారెడ్డికి బిగిస్తున్న ఉచ్చు

### వైన్‌షాపులతో పాటు క్వారీ సీజ్

### జయచంద్రా వర్గీయుల్లో నెలకొన్న ఆందోళనలు



మదనపల్లె, అక్టోబర్ 9 ప్రభాతవార్త : ములకలచెరువు నకిలీ లిక్కర్ తయారీ కేసులో దాసరపల్లె జయచంద్రారెడ్డికి ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మొలకలచెరువులో ఉన్న వైన్‌షాపుతో పాటు, బురకాయలకోట సమీపంలోని తుమ్మణగుట్ట వద్ద ఉన్న క్వారీని కూడా బుధవారం రాత్రి మైనింగ్ అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో 21మంది నిందితులను గుర్తించగా ఇందులో 12మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. టిడిపి నేతగా ఉంటూ తంబళ్ళపల్లె ఇన్‌చార్జ్‌గా కొనసాగిన దాసరపల్లె జయచంద్రారెడ్డి, అతని భావమరిది మంత్రి గిరిధర్‌రెడ్డిలపై కేసులు నమోదు చేయనున్నట్లు ఎక్స్పైజ్ వర్గాల ద్వారా తెలిసింది. ఏ-2గా కట్టారాజు, ఏ12 శ్రీనివాసరాజును కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు. నకిలీ లిక్కర్ కేసులో ఇప్పటికే టిడిపి అధిష్టానం తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న దాసరపల్లె జయచంద్రారెడ్డిని, కట్టా సురేంద్రనాయుడును పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ములకలచెరువులో చోటు చేసుకొన్న నకిలీ మద్యం తయారీ కేసుకు సంబంధించి సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని పత్రికా ముఖంగా కూడా వెల్లడించారు. ఎక్స్పైజ్ కమీషనర్‌తో పాటు ఉన్నతాధికారులకు ఈ కేసును నిక్కచ్చిగా నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మరో వైపు బురకాయల కోట వద్ద ఉన్న క్వారీకి ఎలాంటి అనుమతులు లేకుండా జయచంద్రారెడ్డి బావమరిది మంత్రి గిరిధర్‌రెడ్డి నడుపుతుండడంతో మైనింగ్ అధికారులు క్వారీని తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా ముదివేడు వద్ద ఎస్‌సిలకు సంబంధించిన భూములను జయచంద్రారెడ్డి పిఏ పేరుపైన అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని వైకాపాకు చెందిన నాయకులు గురువారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో బహిరంగంగా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏడాదన్నర కాలంలో దాసరపల్లె జయచంద్రారెడ్డి నియోజకవర్గంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని వైకాపా నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా మొలకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసులో జయచంద్రారెడ్డికి అన్ని విధాల ఉచ్చు బిగిస్తోందని నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆందోళన నెలకొంది తంబళ్ళపల్లె నియోజకవర్గానికి కూడా కొత్త ఇన్‌చార్జ్ నియామకానికి సంబంధించి దాసరపల్లె జయచంద్రారెడ్డి అనుచరవర్గంలో అధిష్టానం కసరత్తు చేస్తోంది.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సన్నద్ధం కావాలి

- స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాతంగా ఎన్నికలు జరగాలి
- మహిళా భద్రత, గంజాయి నిర్మూలనకు రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం
- నేర సమీక్షా సమావేశంలో అధికారులకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ దిశా నిర్దేశం



కడప క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు వీలుగా ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా ట్రబుల్ మాంగర్లపై, ఎన్నికల నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈవ్ టీజింగ్, మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లాలో నేరాల నిరోధానికి అన్ని సబ్ డివిజన్‌లలో క్రైం పార్టీలను ఏర్పాటు చేయాలని డీఎస్పీలకు సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని విద్యా సంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆలయాలు, మసీదులు, చర్చిలలో ఏపీ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ యాక్ట్ మేరకు సీసీ టీవీ కెమెరాలు అమర్చుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కమిటీ సభ్యులతో మాట్లాడి త్వరితగతిన అమర్చుకునేలా చూడాలన్నారు. ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో హత్య కేసును త్వరితగతిన చేదించిన డీఎస్పీ భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు రూరల్ సీఐ నాగభూషణ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (ఏఆర్) బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి, డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, ప్రత్యేక విభాగాల

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్తి కుమార్ ను ఆహ్వానిస్తున్న డాక్టర్ బాలరాజు రాజంపేటలో రాష్ట్రస్థాయి ఐఎంఏ సదస్సు



రాజంపేట, అక్టోబర్ 9 ప్రభాతవా ర్త ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశం రాజంపేట లో నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాలరాజు తెలిపారు. గురువారం అమరావతిలో డాక్టర్. బాలరాజు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ ను సమావేశానికి ఆహ్వానించారు. తప్పక సమావేశానికి వస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రాజంపేట బ్రాంచ్ నుండి రాష్ట్ర అధ్యక్షులు గా డాక్టర్ బాలరాజు ఎన్నిక అవ్వడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుని ప్రమాణ స్వీకారోత్సవానికి, స్టేట్ అయ్యా మీ కాన్ఫిరెన్స్ కు ముఖ్య అతిధిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఒంటిని కలిసిన వారిలో ఏపీఎంసీ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు, డాక్టర్ సుధాకర్, ఎగ్జిక్యూట్ కమిటీ డాక్టర్ దగ్గుపాటి నవీన్, స్టేట్ జనరల్ సికిరేటరీ డాక్టర్ బోస్ పాల్గొన్నారు.

## కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసిపి దిగజారుడు రాజకీయాలు టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు



రాజంపేట,అక్టోబర్ 9 ప్రభాతవా ర్తకులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ధ్వజమెత్తారు.వైసిపికి రాజ్యాంగం అంటే గౌరవం లేదనీ, రాజ్యాంగ నిర్మాత పై ప్రేమ లేదని, అందుకే ఆ పార్టీ నాయకుడు చిత్తూరు జిల్లా దేవళంపేటలో నిప్పు పెట్టారని మండిపడ్డారు.అంబేద్కర్ విగ్రహం కు కూడా తమ స్వార్థం కోసం దహనం చేయడం అమానుషమన్నారు. ఓట్ల కోసం దేనికైనా దిగజారే తత్వం వైసీపీ నాయకులదనీ మండిపడ్డారు.ప్రజలు బుద్ధి చెప్పినా,11 సీట్లు ఇచ్చినా రాష్ట్రం లో అశాంతి నెలకొల్పేందుకు వైసీపీ భారీగా కుట్రలు పన్ను తోందని ఆరోపించారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధమని,రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే ఓర్వలేక కుట్రలు పన్నుతున్నారని విరుచుక.అంబేద్కర్ గ్రహానికి నిప్పు పెట్టిన వారికి,పెట్టించిన వాటికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఓట్ల కోసం దళితులను వాడుకోవడం కాదు,వారి జీవితాలు మార్చడం కోసం పనిచేయాలని హితవుపలికారు.వైసీపీ అరాచకాలు కూటమి ప్రభుత్వ హయాంలో సాగనివ్వమని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మంద శీను, రామమోహన్, తెలుగు యువత నిరుద్యోగ జేఏసీ కన్వీనర్, సిద్దిక్ పాల్గొన్నారు.

## ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి......

### ....జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



రాయచోటి, అ అక్టోబరు 9, ప్రభాతవార్త: ప్రభాతవాప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, మూడంచల గ్రామం మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... ఆసుపత్రుల సేవలు, రీ సర్వే, తదితర సేవలపై సమీక్షిస్తూ ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రులలో మందుల కొరత ఉండరాదని, ఈఔషధీ లో మందుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ ఈపంట వివరాలు నమోదు చేసి పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ జరగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతుల పింఛన్లకు సంబంధించి అప్పీళ్ల పై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. మూడంచెల గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ

## ..ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయండి..

### ..ఈనెల 15 నుండి ప్రభుత్వ మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోళ్లు.. ..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి..



వైయస్సార్ కడప అక్టోబరు 9, ప్రభాతవార్త: జిల్లాలో తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో మే ,జూన్ మాసాలలో నాట్లు వేసిన వరి పంటలు కోతదశకు చేరిన నేపథ్యంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న దాదాపు 9 ఆర్ ఎస్ కె కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ "ఏ" రకానికి రూ.2389 లుగా, సాధారణ రకానికి రూ.2369 లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకవచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి కనీస మద్దతు ధరను పొందాలన్నారు.అలాగే రైతులు వరి ధాన్యంలో తగినంత తేమ శాతం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వేంపల్లి1, కమలాపురం2, సిద్ధవటం1,చెన్నూరు2, ఖాజీపేట1,నంది మండలం 1,పెన్నా పేరూరు 1లలో తొమ్మిది ఆర్ఎస్కే లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల అవసరాన్ని బట్టి మరిన్ని ఆర్ఎస్కే లలో కొనుగోలు కేంద్రాలను పెంచుతామని తెలిపారు. ఈనెల అక్టోబర్ 15 నుండి ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్,సివిల్ సప్లై డిఎం నాగసుధ, మండల వ్యవసాయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు సహకరిద్దాం

### జాతీయ పొగాకు నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి




రాయచోటి అక్టోబర్ 9 ప్రభాత వార్త పొగాకు రహిత సమాజాన్ని నిర్మించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జాతీయ పొగాకు నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి కోరారు. గురువారం ఉదయం డైట్ నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాణి మాట్లాడుతూ సిగరెట్టు, ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందన్నారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు, వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు . ప్రభుత్వ, ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై సి ఒ టి పి ఏ 2003 చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుమతి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యాయినిలు బిఎస్ పద్మావతి, శివలక్ష్మి, ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు చేదించిన పోలీసులకు ప్రశంసా పత్రాలు

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త:
కడప జిల్లాలోని ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో హత్య కేసు త్వరితగతిన చేదించిన డీఎస్పీ పి.భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు రూరల్ సీఐ ఎం.నాగభూషణ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారి వివరాలు..ప్రొద్దుటూరు డీఎస్పీ పి.భావన, రూరల్ సీఐ నాగభూషణ్, ఎస్సై అరుణ్‌రెడ్డి, ఎస్సై రాజు, హెడ్ కానిస్టేబుల్ దేవదాసు, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, సునీల్, లక్ష్మీప్రసాద్, చంద్ర నాయక్, రఘురామిరెడ్డి, రాజేష్, రమణ, మదన్‌మోహన్‌రెడ్డి, వినోద్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, హోంగార్డు రామసుబ్బయ్యలు ఉన్నారు.

## దువ్వూరులో బస్సు షెల్టర్ ఏర్పాటు

దువ్వూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులో ఎట్టకేలకు బస్సు షెల్టర్ ఏర్పాటు అయింది. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రమైన దువ్వూరులో బస్టాండ్ నిర్మించాలని ఎన్నో సార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజలు తీసుకువెళ్లారు. అయితే ఆ బస్టాండ్ సమస్య నెరవేరక పోవడంతో ప్రస్తుతం బస్ షెల్టర్ నిర్మాణం పూర్తి చేసుకుంది. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో అలాగే ఆర్థిక సహాయంతో స్థానిక మూడు రోడ్ల కూడలిలో బస్ షెల్టర్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ షెల్టర్ వల్ల మైదుకూరు నుండి ఆళ్లగడ్డకు పోవు ఆర్టీసీ బస్సులు అలాగే ప్రొద్దుటూరు బస్సులు కూడా ఆగేందుకు ఏర్పాటు చేశారు. బస్ షెల్టర్ నందు ప్రయాణికులకు అవసరమైన ఫ్యాన్లు, కుర్చీలు అలాగే మంచినీటి సదుపాయం కూడా కల్పించారు. రెండు, మూడు రోజుల్లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా దీనిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

## 10వ తేదీ నుండి బోధనేతర పనులను బహిష్కరణ

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్9 ప్రభాతవార్త:
రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు 10వ తేదీ నుండి బోధనేతర పనులను బహిష్కరిస్తున్నట్లు పోరుమామిళ్ల మండలఫ్యాప్టోనాయకులు కె. పుల్లయ్య , కె.చెన్నయ్య,బి.రాంబూపాల్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి ఎ. కొండిశెట్టికి వినతిపత్రం సమర్పిస్తూ భోదనేతర పనుల వల్ల విద్యార్థులకు సరైన న్యాయం చేయలేక పోతున్నామని ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన విధులను మాత్రమే నిర్వహిస్తామని ఏ ఇతర బోధనేతర పనులను నిర్వహించబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల ఫ్యాప్టో నాయకులు చంద్రహాసరెడ్డి, బి. బాలరాజు,సీతారామిరెడ్డి, ఖజా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్9 ప్రభాతవార్త:
పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డిపల్లె గ్రామంలో వర్షకాలం వస్తే పొలాల్లోని నీరు ఊర్లోనున్న వాగు వెంట వెళ్లేవని కానీ కాలక్రమేనా ఆ వాగును గ్రామంలో పూడ్చివేతకు గురైనందున లోతట్టుగా ఉన్న ఇళ్లల్లోకి నీరు చేరుతుందని అలా చేరడం వల్ల ఇళ్లలో నెమ్ము రావడంతో గోడలు బీటబడటం విషపురుగులు పుట్టలు పెట్టడం విష జ్వరాలు ఇంటివారికి రావడం జరుగుతున్నాయని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా ఉపయోగం లేకుండా పోయింది. కాబట్టి ఇదే విషయాన్ని జిల్లా అధికారులకు తెలియజేయాలని స్పందనలో అర్జీ పెట్టడం జరిగిందని అర్జీదారులు తెలియజేశారు. ఇదే విషయంపై మండల డెవలప్మెంట్ అధికారులు ఉపేందర్ రెడ్డి, ప్రసాద్ రావు లు సమస్య ఉన్న గ్రామాన్ని పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని సమస్యగా పరిష్కారానికి ఎమ్మార్వో మరియు ఇరిగేషన్ అధికారులకు తెలియపరిచి పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా కృపానగర్ నందు స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించి సరైన రోడ్డు సౌకర్యం లేనందున ఎన్ఆర్జిఎస్ కింద రోడ్డు సౌకర్యం ఏర్పాటు విధంగా ప్రయత్నిస్తామని డ్రైనేజీ కాలువలకు సంబంధించన సమస్యను కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రావు ఎంపీటీసీ రవికుమార్ , దాసరిపల్లి పిచ్చయ్య గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మాడిశెట్టి సుభాషిని మృతి



బద్వేల్ అర్బన్ అక్టోబర్ 09 ప్రభాతవార్త : బద్వేల్ మున్సిపాలిటీ పరిధి తొమ్మిదవ వార్డు ఆంజనేయ నగర్ లో నివాసముండే మాడిశెట్టి సుభాషిని (55) గుండె పోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు, వివరాల్లోకి వెళితే... శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర (గురు) రైస్ మిల్ యజమాని, ఆర్యవైశ్య వర్తక సంగం ఉపాధ్యక్షులు చాటకొండు సత్యనారాయణ ప్రసాద్ అక్కగారైనటువంటి మాడిశెట్టి సుభాషినికి బుధవారం రాత్రి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు,విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.సి సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కే.వీ సుబ్బారావు, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు ట్రెజరర్ భూపాలం నాగరాజారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు యాదాళ్ల కృష్ణమూర్తి, దర్శి సుబ్బరాజు, గోనుగుంట్ల చందు తోపాటు పలువురు కమిటీ సభ్యులు మృతి చెందిన సుభాషిని భౌతికాయనకి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, అలాగే పలువురు మాట్లాడుతూ ఆంజనేయ నగర్ లో సుభాషిని అందరితో కలిసిమెలిసి ఉంటూ ప్రేమ ఆప్యాయతగా అందర్నీ పలకరిస్తూ ఉండేదని సుభాషిని ఒక్కసారిగా గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఆంజనేయ నగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి, మంచితనానికి మారుపేరుగా ఉంటూ పలువురులో మంచి పేరు తెచ్చుకున్న సుభాషిని ఎక్కడ ఉన్న వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు, అనంతరం కొప్పరపు శ్రీనివాసులు చాటకొండు ప్రసాద్, సత్యానంద్ మరియు పలువురు వారి కుటుంబ సభ్యులు పలువురు నివాళులర్పించారు

## సూపర్‌సేవింగ్స్‌తో ప్రజలకెంతో మేలు

గాలివీడు, అక్టోబర్ 9(ప్రభాతవార్త):
సూపర్ జీఎస్టీ అమలుతో ప్రజలకెంతో మేలు చేకూరుతుందని ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ అన్నారు. గురూరం మండలంలోని నూలివీడు గ్రామ పంచాయతీ పరిధిలో మెడికల్, ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన వైద్య పరికరాలు, మందులపై జీఎస్టీ రేట్లు బాగా తగ్గాయని ఆరోగ్యబీమాకి కూడా జీఎస్టీ వలన ఆదా కలిగిందని ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మందులపై కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన మధ్య తరగతి కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు ఎక్కువ ప్రయోజనం కలిగిందని తెలిపారు. అంతేగాక జీఎస్టీ తగ్గింపుతో నిత్యావసర సరుకులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యవసాయ పరికరాల ధరలు చాలా తగ్గాయన్నారు. దీంతో ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం..



బ్రహ్మం గారిమఠం అక్టోబర్ 09
భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి ప్రతి నెల 9వ తేదీన మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలకు వచ్చే వారి ఆకలి కడుపుతో వెళ్లకూడదని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు భోజన సదుపాయం అందజేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు, ప్రభుత్వ వైద్యాధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మంగారి ఆలయం నుండి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం మంచి సంతోష తగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెటేటి పుల్లయ్యని ఘనంగా సత్కరించిన అతికారి కృష్ణ

సిద్ధవటం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



జనసేన పార్టీ కోశాధికారి సీనియర్ ఆడిటర్ ఏ వి రత్నం స్నేహితులు విజయవాడ రాయల్ క్లబ్ ఫౌండర్ రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పెటేటి పుల్లయ్య కు మర్యాద పూర్వకం గా కలిసి, ఘనంగా సత్కరించిన అన్నమయ్య జిల్లా, జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య పసుపులేటి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

### అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి దళిత సంఘం నేతలు వైసిపి కుట్రలపై కదం తొక్కిన దళిత నేతలు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడంపై నిరసన

రాజంపేట,అక్టోబర్ 9 ప్రభాతవావైసిపి కుట్రలపై కదం తొక్కిన దళిత నేతలు,దేవలంపేట లో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం పై రాజంపేటలో టిడిపి నేతలు గురువారంర్యాలీ నిర్వహించారు.వైసిపి కుట్రలపై దళిత నేతలు మండిపడ్డారు. రాజంపేట ఆర్ఎస్ రోడ్డు నుంచి ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. దారి పొడవున వైసిపి డౌన్ డౌన్ ,పులివెందుల ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ ప్లే కార్డులతో నినాదాలు చేశారు. వైసీపీ నేతలే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి దాన్ని తెలుగుదేశం పార్టీ వర్గీయులపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్ విమర్శించారు



## విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొమరా వెంకట నరసయ్య అరెస్టు

### భయంతోనే జగన్ మంత్రి మండిపల్లి పై ఆరోపణలు .రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకటరసయ్య



రాజంపేట,అక్టోబర్ 9 ప్రభాతవా ర్తజగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన 3500 కోట్ల అవినీతి లిక్కర్ స్కామ్ లో అంతిమ లబ్ధిదారుడు జగన్ రెడ్డినే అని సిట్ కు ఆధారాలు లభ్యం కావడంతో తనని ఎక్కడ అరెస్ట్ చేస్తారనే భయంతో రాష్ట్ర మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటరసయ్య అన్నారు. ములకలచెరువు నకిలీ మద్యం కేసులో టీడీపీని వైసీపీ అధినేత విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి హయాంలోనే ప్రాణాలు హరించే నకిలీ మద్యం ప్రభుత్వమే అమ్మిందని ధ్వజమెత్తారు. గురువారం ఒంటిమిట్ట హరిత హోటల్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 సిబిఐ కేసుల్లో,6 ఈడి కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి గడిచిన 11 సంవత్సరాలుగా బెయిల్ పై ఉంటూ ముఖ్యమంత్రి పదవి కూడా వెలగపెట్టి 3500 కోట్ల రూపాయల లిక్కర్ స్కామ్ లో అడ్డంగా దొరికిపోయిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కుటుంబం గత ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో ల్యాండ్, సాండ్ మైన్ ,వైన్, కుంభకోణాలు చేసి అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయలు బహిర్గతం చేయడంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రముఖ పాత్ర పోషిస్తున్నారనే అక్కసుతో ఈరోజు మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మొలకలచెరువు మద్యం తయారీ కేంద్రం వైయస్సార్ పార్టీ నాయకుల పేరుతో ఉన్న ఆ విషయాన్ని బహిర్గతం చేయకుండా సంబంధంలేని మంత్రి మండిపల్లెపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న జై చంద్ర రెడ్డిని, సురేంద్ర నాయుడుని తెలుగుదేశం పార్టీ సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. జైల్లో ఉన్న చెవిరెడ్డిని గాని బెయిల్ పై ఉన్న మిథున్ రెడ్డిని కానీ సస్పెండ్ చేసే దమ్ము ధైర్యం జగన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. వేలకోట్ల కుంభకోణంలో ఇప్పటికే ఇరుక్కుని 17 సిబిఐ కేసులు పెట్టించుకున్న జగన్ రెడ్డి మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి ఏమాత్రం లేదని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో నాయకు లు మామిళ్ళ ఈశ్వరయ్య, పార్లమెంట్ పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మోదుగుల నరసింహులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పామూరు సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో మాజీ నందిమండలం సుధాకర్ రాజు, మాజీ ఎంపిటిసి సుభాన్, సీనియర్ నాయకులు మామిళ్ళ రామకృష్ణయ్య, రేవిళ్ళ బాలమున్నయ్య, పత్తి కృష్ణయ్య, వినోద్ రెడ్డి, కృష్ణారెడ్డి రఘునాథ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బిసి నాయకుడు మోలాలి, నడింపల్లి దిలీప్ పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ పై అవగాహన

దువ్వూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. స్థానిక ప్రాథమిక కేంద్ర ఆవరణంలో జరిగిన సదస్సులో వీరు మాట్లాడుతూ సూపర్ జీఎస్టి యొక్క ముఖ్య ఉద్దేశం, కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆరు నెలలకు ఒకసారి వంటి పరీక్షలు చేయించుకోవాలని కంటి వైద్య సహాయకులు చంద్రమోళి అన్నారు. ఈ కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది రాజగోపాల్, శివ గంగరాజు, సువర్ణ, జీఎస్టీ నిర్వాహకులు రవి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పత్తి సుబ్బమ్మ మృతి బాధాకరం

### సుబ్బమ్మ భౌతికాయానికి నివాళులర్పించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్ అర్బన్ అక్టోబర్ 09 ప్రభాతవార్త
బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలములోని నారాయణరాజుపేట గ్రామానికి చెందిన ఉప్పతి సుబ్బమ్మ ఆనె వృద్ధురాలు గత కొద్దిరోజులు అనారోగ్యంగా ఉంటూ మృతి చెందారు,సుబ్బమ్మ మృతి చెందిన విషయం స్థానిక నాయకులు సమాచారం ఇచ్చిన వెంటనే విషయం తెలుసుకున్న కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి నారాయణ రాజుపేట లోని సుబ్బమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన సుబ్బమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు,వారి వెంట అరవ శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ..సుండుపల్లెమ్మ దేవతకు చెందిన భూమి ఆక్రమణ..



సుండుపల్లె, అక్టోబర్ 09, ప్రభాతవార్త:
జిల్లాలో ఆక్రమించుకున్న దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు దేవాదాయ శాఖ అధికారి విశ్వనాధం తెలిపారు. సుండుపల్లెకు సమీపంలో రెవెన్యూ ఆర్ ఎస్ ఆర్, దేవదాయ శాఖ రికార్డుల ప్రకారం 2127సర్వే నంబర్ లో సుండుపల్లెమ్మ దేవతకు చెందిన అక్రమణలకు గురయిన 4.40ఎకరాల మాన్యం భూములను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుండుపల్లెమ్మ దేవత పేరుతో దేవాదాయ శాఖ లో రిజిస్టర్ అయిన భూముల కోసం కొంతకాలం క్రితం సి అరుణ అనే మహిళ పేరుతో దేవాదాయ శాఖ నిరభ్యంతర పత్రం కోసం దరఖాస్తు చేయగా తాము తిరస్కరించామని తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి తొమ్మిది మంది పేర్లతో రెవెన్యూ రికార్డులలో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. వీటిపై రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పీల్ చేశామని త్వరలో నోటీసులు వస్తాయన్నారు. అవసరమైతే దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ లో కూడా అప్పీల్ చేయడానికి వెనుకడుగు వేయమని తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాలో 59మందికి నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు.

### ఖాజీపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ఆటల పోటీలు...



ఖాజీపేట, అక్టోబర్ 09, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన ఖాజీపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఎస్జీఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలు అట్టహాసంగా జరిగాయి. ప్రారంభ వేడుక నందు ఖాజీపేట మండల అభివృద్ధి అధికారిణి దివిజా సంపతి, మండల విద్యాశాఖ అధికారి సత్య నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాల అంకిరెడ్డి, ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ మరియు మండల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నిత్య ప్రభాకర్ లు పాల్గొన్నారు. సుమారుగా 300 మంది క్రీడాకారులు ఈ ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి అన్ని ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు నిత్య ప్రభాకర్, ఉమేష్, కవిత, సునీత, ఏంజెల్ రంగ సింహా, ఆనంద్ మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల జోలికొస్తే సహించేది లేదు

బద్వేల్ ,అక్టోబర్ 9, ప్రభాతవార్త బద్వేల్ మండలంలోని తెలగాపురం గ్రామం తిప్పనపల్లి రెవిన్యూ గ్రామం సర్వే నెం.4071 విస్తీర్ణం ఎ 3.23 సెంట్లు సర్వే నెం.410 ఎ 0.60 సెంట్లు సర్వే నెం.4161 ఎ 0.90 సెంట్లు ప్రభుత్వ భూమిలో కుటుంబం వారు ఆక్రమించుకొని అనధికారికంగా స్తంభాలు నాటారు. అలాగ తిప్పనపల్లి గ్రామం సర్వే నెం.413 విస్తీర్ణం ఎ 1.70 సెంట్లు సర్వే నెం.414 ఎ 4.15 సెంట్లు ప్రభుత్వ భూమితో పాటు గ్రామం సర్వే నెం.4121 విస్తీర్ణం ఎ 1.63 సెంట్లు సర్వే నెం.412 ఎ 1.25 సెంట్లు ప్రభుత్వ భూమిని అనధికారికంగా పోల్స్ నాటి ఆక్రమించారు విషయం తెలుసుకున్న బద్వేలు తహసిల్దారు ఉదయ భాస్కర్ రాజు, సదరు స్తంభాలను తొలగించి ఆక్రమణను అరికట్టారఆక్రమణదారులపై క్రిమినల్ కేసు పెట్టి కఠినమైన చర్యలు తీసుకొని ఉన్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా ప్రభుత్వ భూములను, ఇంటి స్థలాలను ఆక్రమించిన యెడల కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

కడప క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గురువారం రిమ్స్ ఎస్సై సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ మాట్లాడడం ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనోవేదన లాంటి దుస్థితి ఎవరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని సుభాష్‌చంద్రబోస్ విజ్ఞప్తి చేశారు.

### 5. వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ఎంపి మేడా రఘునాథరెడ్డి

రాజంపేట,అక్టోబర్ 9 ప్రభాతవా ర్తజిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా తయారు కావాలంటే పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, సమిష్టికృషి తోనే పార్టీ బలంగా తయారవుతుందని తిరుపతిజిల్లా పార్టీ పరిశీలకులు ,రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి అన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశం ఆకేపాటి ఎస్టేట్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు అమర్నాథరెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కుటుంబాల శ్రేయస్సు కోసం పరితపించే పార్టీ వైయస్సార్సీపి అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పార్టీని నిర్మాణాత్మకంగా పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

సిద్ధవటం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త
ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ పట్నాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా జి. సి. డి. ఓ దార్ల రూతుఆరోగ్య మేరీ విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సమీర్ బాష అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో మనము శారీరిక ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో మానసిక ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనలు పెంపొందించడం మనందరి బాధ్యత అని తెలిపారు. తరువాత సమగ్ర శిక్ష జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ దార్ల రుతు ఆరోగ్య మేరీ విద్యార్థులకు మానసిక ప్రశాంతత భావోద్వేగ సమతుల్యత, ఒత్తిడి నియంత్రణ పద్ధతులపై మార్గదర్శనం చేశారు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసింహరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు గురి కాకుండా ఉత్సాహంగా సంతోషంగా ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యను అభ్యసించే విధంగా ఉపాధ్యాయులు చర్య తీసుకోవాలన్నారు. తరువాత ఉపాధ్యాయులు ,విద్యార్థులు అధికారులు అందరూ కలిసి మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సురేష్ ఉపాధ్యాయులు సిరాజుల్ల ,రవిశంకర్, మహబూబ్ బాషా ,చంద్రశేఖర్ సుమతి ఒకేషనల్ టీచర్స్ మోలాలి, హేమంత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణ

## కట్టడాలు నిలుపుదల చేసిన పోలీసులు



సిద్ధవటం అక్టోబర్ 9 ప్రభాతవార్త
ఇంటిస్థల విషయమై విరువర్గాల ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకోవడంతో ఇరు వర్గాలకు చెందిన వ్యక్తులకు గాయాలయ్యాయి సిద్ధవటం మండలంలోని మాధవరం, 1 గ్రామం, రోడ్ నెంబర్ 1 పెద్దపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 87/2 నందు 20 సెంట్లు స్థలంలో మాధవరం గ్రామానికి చెందిన విజయ్ అనే వ్యక్తి గురువారం,గృహ నిర్మాణం పనులు చేపడుతుండగా గాలి సుబ్రమణ్యం మరియు కొంతమంది నిర్మాణ పనులకు అడ్డు తగలడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్లు విసిరుకోవడంతో వివాదం తలెత్తి ఘర్షణ వాతావరణం నెలకొంది ఘర్షణలో విజయ్ అనే వ్యక్తికి తలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్య సేవలు కోసం కడప రిమ్స్ తరలించారు ఇరువర్గాలు స్థలం మాదంటే మాదంటూ ఘర్షణ చేసుకోవడంతో పోలీసులు, వీఆర్వో రేణుక,చేరుకొని గృహ నిర్మాణ పనులు నిలుపుదల చేశారు జరిగిన సంఘటనపై స్థానిక మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పోలీసులు విచారిస్తున్నారు

## ఎరువుల దుకాణాలు తనిఖీ



దువ్వూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులోని రసాయనిక ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు దుకాణాల్లో రసాయనిక ఎరువులకు సంబంధించిన శాంపిల్స్ ను సేకరించారు. వీటిని ప్రభుత్వ ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. రసాయనిక ఎరువుల్లో నిర్ణయించిన మేరకు నత్రజని, పొటాష్, భాస్వరం ఉందా లేదా గమనిస్తామన్నారు. అక్కడి నుండి వచ్చిన నివేదికలను పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రసాయనిక ఎరువులను విక్రయించాలని, ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టాక్ బోర్డు, రిజిస్టర్లు పరిశీలించారు.

## డాన్స్ మాస్టర్ కుటుంబానికి చేయూత



బద్వేలు ,అక్టోబర్ 9, ప్రభాతవార్త
బద్వేల్ లో ఉన్నటువంటి సీనియర్ డాన్స్ మాస్టర్ అల్తాఫ్ ఈ మధ్యకాలంలో మరణించారు. కాగా వారి కుటుంబం పడుతున్న ఇబ్బందులను గమనించి బద్వేల్ డాన్స్ మాస్టర్స్ యూనియన్ అనూష్ డాన్స్ అకాడమీ, భవాని డాన్స్ అకాడమీ ఈవెంట్స్, వెంకట్ ఆర్కెస్ట్రా మెగా ఈవెంట్స్, డైమండ్ మెగా ఈవెంట్స్ నెల్లూరు సీనియర్ యాంకర్ డాన్సర్ గండికోట కృష్ణవేణి తదితరులు వారి యొక్క అవసరాల నిమిత్తం బియ్యము నిత్యవసర సరుకులు సహాయం చేశారు. కావున ఆయన యొక్క ఆత్మ శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

బద్వేలు, అక్టోబర్ 9, ప్రభాతవార్త



బద్వేల్ నియోజకవర్గం లోని వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురికి మంజూరైన 28,24,385 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బద్వేల్ టీడీపీ ఇన్చార్జి రితేష్ రెడ్డి గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా పేదలు అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడకూడదని అభ్యర్థించిన ప్రతివారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేస్తూ చంద్రబాబు నాయుడు పెద్ద మనసు చాటుకుంటున్నారని కొనియాడారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 400 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఎవరైనా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకున్న ధ్రువీకరణ పత్రాలతో సంప్రదిస్తే తప్పక సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు చేస్తామన్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

## ..హెల్మెట్ లేని ప్రయాణము నేరము సుండుపల్లి ఎస్ ఐ..

సుండుపల్లె, అక్టోబర్ 09,ప్రభాతవార్త:



వాహనదారులు నియమ నిబంధనలు తప్పక పాటించాలని లేనిపక్షంలో జరిమానాలు మరియు శిక్షలకు గురికావలసి వస్తుందని సుండుపల్లె ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని వెంగం రాజు గారి పల్లి సమీపంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగా లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనాల యొక్క రికార్డులు తప్పనిసరిగా వాహనాలలోనే ఉంచుకోవాలని, హెల్మెట్ లేని ప్రయాణం నేరమని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహన దారులను హెచ్చరించారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.